పెత్తందారులకు పేదలకు మధ్య యుద్ధం

కొండాపురం : రాబోయే ఎన్నికల్లో పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం లావనూరులో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన పాతకొండాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలగురించి వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు పెద్దపీట వేశారన్నారు. డ్వాక్రా రుణమాఫీ చెస్తానని చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలుగా డ్వాక్రా రుణమాఫీ చేశాడన్నారు. జగనన్న మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తాడన్నారు. వైఎస్సార్ ఆసరా, అమ్మఒడి వంటి పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. లావనూరు జగనన్న కాలనీలో 45 కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎవరూ టీడీపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. మనమందరం కలసి వైఎస్ జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిదేవి, జెడ్పీటీసీ ఎద్దు భారతి, డి.వెంకటరామిరెడ్డి, డి.రవీంద్రనాథ్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కొండు రామిరెడ్డి, రామాంజినేయులరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, చోటు, కిట్టయ్య పాల్గొన్నారు.


గ్రామ సచివాలయంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి


చిన్నదండ్లూరులో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమ పాలనలకు పెద్ద పీట

ఎర్రగుంట్ల : అభివృద్ధి, సంక్షేమ పాలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని చిన్నదండ్లూరు నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. అనంతరం ఆయన ఇల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, విలేజ్ క్లినిక్‌ల భవనాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ మోపూరి వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యావన శాఖ ప్రధాన కార్యదర్శి సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎంపిడీఓ జాషువా, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న నేత వైఎస్ జగన్

జమ్మలమడుగు : మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న చేయూత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతోపాటు ప్రతి నిరుపేద మహిళలకు లబ్ధి చేకూర్చి వారిని లక్షాధికారులను చేయాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు. అందులో భాగంగా 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఏడాదికి రూ.18500 ఇవ్వడంతోపాటు, అర్హులైన నిరుపేద, మధ్య తరగతి మహిళల సొంతిటికల నెరవేర్చారన్నారు. హస్తకళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మీ, హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజం, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు సింగరయ్య, పోరెడ్డి రామలక్షుమ్మ, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్చల్ శ్రీను, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని 4వ విడత చేయూత ద్వారా 1712 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళలకు రూ.3 కోట్ల 21లక్ష మంజూరైందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో చంద్రమౌళి, ఏపీఎం ఏసీ ధనుంజయ, ఏపీఎం ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. అలాగే బొందలకుంట గ్రామంలో ఆయన నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త క్లినిక్‌లను ప్రారంభించారు.

నేడు ఎర్రగుంట్లలో..

పట్టణ పరిధిలోని ఎస్సీ కల్యాణ మండపంలో గురువారం వైఎస్సార్ చేయూతను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పంపిణీ చేయనున్నారని మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణయ్య, వెలుగు ఏపీఎం జగదీశ్వరీలు ఓ ప్రకటనలో తెలిపారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుంద్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వడ్లతల ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

18 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

కమలాపురం : స్థానిక సీఎస్ఐ చర్చీ మైదానంలో ఈనెల 18వ తేదీ నుంచి జిల్లాస్థాయి హాట్ టెన్నిస్‌బాల్ టి-10 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ సునీల్, సురేంద్రబాబు, సుందర్, దినకర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.50వేలు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అందజేస్తారని తెలిపారు. అలాగే ద్వితీయ బహుమతి రూ.30వేలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 17లోపు ఎంట్రీ ఫీజు రూ.1200 చెల్లించి తమ జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు 79951 28196, 98853 89165 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పౌష్టికాహారంపై గర్భిణులకు అవగాహన

లింగాల : మండలంలోని పార్నపల్లెలో బుధవారం గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పోషణ పక్వాడపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా పోలీసు వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

వేంపల్లె : స్థానిక తలిశెట్టి శేషమ్మ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి రాస్తున్న విద్యార్థినులకు పరీక్ష సామగ్రిని బుధవారం ఆ యా పాఠశాల హెచ్ఎం చేతుల మీదుగా అక్షర బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజయభారతి పంపిణీ చేశారు. ఎగ్జామ్‌పాడ్, హాల్‌టికెట్ కవర్, పెన్నులను పంపిణీ చేశారు. పరీక్షలపై భయం వదిలి ఇష్టంతో చదవాలని దాని ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థినులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తలిశెట్టి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెల్లింపు


బీమాను అందజేస్తున్న చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పట్టణంలోని నగరిగుట్ట సచివాలయ పరిధిలో అనారోగ్యంతో మంజుల యువరాజ్ మరణించారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ చెల్లింపు కింద రూ.10 వేలను నామినీ అయిన యువరాజ్ భార్య మంజులదేవికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అందజేశారు. రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, జేఏసీ అధ్యక్షుడు చంద్రమౌళి, కౌన్సిలర్లు, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ శరత్‌బాబు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

వేంపల్లె : పట్టణంలో భారతదేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ రెండవ కెనరా బ్యాంకు భవనాన్ని బుధవారం రీజనల్ మేనేజర్ మురళీమోహన్ ప్రారంభించి మాట్లాడారు. దేశంలో కెనరా బ్యాంకు ద్వారా రూ.23 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన సేవలు అందిస్తారన్నారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు హౌసింగ్, పర్సనల్ లోన్లు ఇస్తామన్నారు. రీజనల్ మేనేజర్ అయూబ్, బ్యాంకు మేనేజర్ మనోజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు

కమలాపురం : సోషల్ మీడియాలో ఎవరైన ఏ గ్రూపునకు చెందిన వారైన రెచ్చగొట్టే, అసభ్యకర, గొడవలకు దారితీసే పోస్టులు పెడితే వారితో పాటు గ్రూప్ అడ్మిన్స్‌పై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాలో కొందరు ఇతరులను రెచ్చగొట్టే విధంగా, అసభ్యకరంగా, గొడవలకు దారితీసే విధంగా పోస్టులు పెడుతున్నారని అలాంటి వారు ఏవరైనా వారితో పాటు అడ్మిన్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

పెండ్లిమర్రి : మండలంలోని గొందిపల్లె గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖలీల్ కత్తితో బెదిరించాడని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పెండ్లిమర్రి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఖలీల్ మంగళవారం రాత్రి 9గంటల సమయంలో నా వాట్సాప్ నెంబర్‌కు అసభ్యపదజాలం మెసేజ్ చేయడమే కాకుండా బుధవారం పంచాయతీ కార్యదర్శులకు మీటింగ్ జరుగుతున్నప్పుడు సంబంధిత గ్రామసచివాలయ పంచాయతీ కార్యదర్శికి అతనికి నోటీస్ ఇవ్వమని చెప్పగా బుధవారం సాయంత్రం ఖలీల్ ఎంపీడీవో చాంబర్‌కు వచ్చి కత్తితో బెదిరించాడన్నారు. ఎంపీడీవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేనట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

లింగాల : లోపట్నూతల గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ట్రాన్స్‌కో అధికారులు టెక్నికల్ చార్జ్‌చేసి ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల ఎగువపల్లి, లోపట్నూతల, తాతిరెడ్డిపల్లి, దిగువపల్లి గ్రామాల్లోని రైతులకు మెరుగైన వ్యవసాయ విద్యుత్ అందుతుందని ఎంఎస్‌టీ ఈఈ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

పులివెందులలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం


ఇంటింటి ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రుక్మిణమ్మ, కౌన్సిలర్ శైలజ


ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ కోడి రమణ

పులివెందుల టౌన్ : స్థానిక 8వ వార్డులోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయం వద్ద నుంచి వార్డు కౌన్సిలర్ గాజుల శైలజ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రుక్మిణమ్మ, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధర్‌రెడ్డిలు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరు వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవాలన్నారు.

దీంతో మరిన్ని సంక్షేమ ఫలాలను పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మిట్టమల్లేశ్వరస్వామి, ఆంకాలమ్మ ఆలయ చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్‌లు, మాజీ ఆలయ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ్య, బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, బలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలర్ బొగ్గిటి దేనియల్ పురుషోత్తం, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి కృష్ణమూర్తి, కో ఆప్షన్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే స్థానిక 7వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ గాజుల సలీమ బాబయ్య, బలిజసంఘం అధ్యక్షుడు గురుప్రసాద్‌లు, 30వ వార్డుల్లో కౌన్సిలర్ షాహిద సిద్దయ్య, 2వ వార్డులో రవి గంగాలక్ష్మిలు జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్‌లు ఇటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే 20వ వార్డు కౌన్సిలర్ శ్యామల, 21వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ, 22వ వార్డు కౌన్సిలర్ చవ్వా లక్ష్మి భార్గవి, 23వ వార్డులో జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కొంగనపల్లె మురళీ, 24వ వార్డు కుళ్లాయప్పల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా వార్డులలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ పిల్లల భవిష్యత్తుకు భరోసా

వేంపల్లె : మైనార్టీ పిల్లల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి ముస్లిం మైనార్టీల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అదే తరహాలో తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. వేంపల్లెలో ఉర్దూ జూనియర్ కళాశాలలో అధునాతన హంగులతో, కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తగ్గకుండా డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ, మౌలిక వసతులు కల్పించారన్నారు. అందుకు దాదాపు రూ.7.76 కోట్ల నిధులు ఖర్చు చేశారన్నారు. అలాగే అన్నకు తగ్గ తమ్ముడిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎళ్లవేళలా ముస్లింల అభివృద్ధికి, సంక్షేమానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని, ఎప్పటికీ ప్రతి ముస్లిం కుటుంబం వైఎస్ కుటుంబం వెంటే నడుస్తోందన్నారు.

వృద్ధులు వైద్యపరీక్షలు చేయించుకోవాలి

పులివెందుల రూరల్ : వృద్ధులు ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రమణారెడ్డిలు తెలిపారు. పట్టణంలోని నగరిగుట్ట సమీపంలో ఉన్న నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వృద్ధుల సంక్షేమం కోసం వారి ఆరోగ్యాలు బాగుండాలన్న లక్ష్యంతో వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడ మందులను పంపిణీ చేశారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పెద్దముడియం : కొండసుంకేసుల గ్రామంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో మదుగాళ్ల సుబ్బరాయుడుపై దాడి చేసి అతని వద్దనుంచి 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

డ్రైనేజ్ సమస్య పరిష్కారం

కమలాపురం : మండల పరిధిలోని చిన్నచెప్పలిలో డాక్టర్ రమ్యతారెడ్డి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించారు. చిన్నచెప్పలిలో ఆమె ఈనెల 11వ తేదీన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ట్యాంక్ కాలనీలోని డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని శుభ్రం చేయాలని కాలనీ వాసులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా పూడిక తొలగించి మరమ్మతులు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. బుధవారం ఆ కాలనీలోని డ్రైనేజ్‌లో పూడిక తొలగించి శుభ్రం చేశారు. చిన్నచిన్న మరమ్మతులు చేశారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు. కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు, రమ్యతారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంతతకు భంగం కలిగిస్తే చర్యలు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : వచ్చే ఎన్నికల్లో గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మైలవరం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలైన కంబాలదిన్నే, కల్లుట్ల, వద్దిరాల, చిన్నకొమ్మెర్ల, నవాబుపేట, తలమంచిపట్నం గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు.

చింతకొమ్మదిన్నె : మండలంలోని బోధిద్దులపల్లి వీధుల్లో బుధవారం సీఐ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పారా మిలిటరీ సిబ్బంది కవాతు నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీకేదిన్నె పోలీసు సిబ్బంది పారా మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

పెద్దముడియం : మండలంలోని పాలూరు గ్రామంలో రూ.21 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, ఎంపీపీ కె.కె.సుధ ప్రారంభించి మాట్లాడారు. మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సాంబశివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు అండగా జగనన్న

చక్రాయపేట : అక్కచెల్లెమ్మలకు అండగా నిలబడి వారు ఆర్థికంగా నిలబడేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరచిన మీ బిడ్డ జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వైఎస్ఆర్ చేయూత చివరి విడత కార్యక్రమంలో పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు బ్యాంకుల్లో ఉన్న మీ బంగారు విడిపించి మీఇంటికి తెచ్చిస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశాడన్నారు. మళ్లీ మోసం చేసేందుకు కొత్త కొత్త హామీలతో మీముందుకు వస్తున్నాడని వారి మాటలు నమ్మొద్దన్నాడు. వీటికి తోడు రుణమాఫీ అనిచెప్పి రైతులను కూడా నిలువునా మోసం చేశాడన్నారు. మళ్లీ జగనన్నను ఆశీర్వదిస్తే ఇచ్చిన హామీ మేరకు మీకు అండగా నిలబడటమే కాకుండా మరింత లబ్ధి చేకూర్చే పథకాలను అమలులోకి తెస్తాడన్నారు. అనంతరం 1166 మందికి చేయూత కింద మంజూరైన రూ.2,18,63,000 మెగా చెక్కును అందజేశారు. అంతకు ముందు ఆయన గంగారపువాండ్లపల్లెలో అంగన్‌వాడీ స్కూల్‌ను ప్రారంభించారు. అదే గ్రామంలో సుమారు 20 మంది నిరు పేద రైతులకు పట్టాలను అందజేశాడు. అనంతరం చక్రాయపేటలోని ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి ఆస్పత్రిలో మందులు, వసతులపై వైద్యాధికారి వాణితో మాట్లాడారు.అక్కడే ఉన్న రోగులతోనూ మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాద రెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, సర్పంచులు మల్‌రెడ్డి, హర్షాద్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు ఉత్తమారెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చక్రాయపేట : మహిళలకు వైఎస్ఆర్ చేయూత చెక్‌ను అందజేస్తున్న వైఎస్ కొండారెడ్డి

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆదరించండి

పెండ్లిమర్రి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి కోరారు. బుధవారం కొండూరు గ్రామ పంచాయతీలోని కొండూరు, కొండూరు, దళితవాడ, ఉలవలపల్లె గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజారెడ్డి, సుబ్బరామిరెడ్డి, రామాంజనేయరెడ్డి, షబ్బీర్, నారాయణ, గురుదీప్‌రెడ్డి, రామాంజి పాల్గొన్నారు.


కొండూరులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి


పులివెందులలో ప్రగతి యూనిట్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్, కమిషనర్

పెండ్లిమర్రి : మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం అవరణలో బుధవారం వైఎస్సార్ చేయూత నాల్గవ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తే ఆకుటుంబం అన్ని విధాలా అభివృద్ధి చేందుతుందన్న ఉద్దేశ్యంతో మహిళా సంక్షేమానికి పెద్ద పీటవేశారన్నారు. వీటితో పాటు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, అమ్మ ఒడి, దిశ చట్టం వంటివి అమలు చేశాడన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెలుతున్నాడన్నారు. పెండ్లిమర్రి మండలంలో 1881 మంది చేయూత లబ్ధిదారులకు రూ.3.52 కోట్ల లబ్ధి చేకూరిదన్నారు. అనంతరం మహిళలకు మెగా చెక్కును అందజేశారు. అలాగే సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి మహిళలు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఏపీఎం వెంకటేశ్వరావు, సర్పంచ్ నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పులివెందుల రూరల్ : ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం బాగుంటుందని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రమణారెడ్డి, మెప్మా సీఎంఎం రాజేశ్వరిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని మారుతిహాల్ సమీపంలో వారు ప్రగతి యూనిట్లను ప్రారంభించి మాట్లాడారు. మెప్మా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్ఎల్ఎఫ్ కింద వ్యాపారాలు చేసుకునేందుకు ప్రతి ఎస్ఎల్ఎఫ్‌కు రూ.50వేలు చొప్పున 44 ఎస్ఎఫ్‌లకు, సమైఖ్యలకు రూ.22 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రతి మహిళ ఒక యూనిట్‌ను ఏర్పాటు చేసుకుని రూ.50వేలను అర్ధరూపాయి వడ్డీతో చెల్లించాలన్నారు. పొదుపు సంఘాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

తొండూరు : రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత పథకం వరంలాంటిదని రాష్ట్ర శాప్ డైరెక్టర్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సభాభవనంలో సర్పంచ్ రాజేశ్వరి అధ్యక్షతన వైఎస్సార్ చేయూత డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం 931 మందికి గానూ రూ.1,75,12,500ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్, సీసీ వెంకటనారాయణ, ఎంపీటీసీ మహేశ్వరి, వెలుగు సిబ్బంది, ఆసరా అక్కచెల్లెమ్మలు పాల్గొన్నారు.


డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న రాష్ట్ర శాప్ డైరెక్టర్, తదితరులు

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చెన్నూరు : సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ పార్థసారథి తెలిపారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లెలో పోలీసు సిబ్బంది కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : మండలంలోని బోధిద్దులపల్లి వీధుల్లో బుధవారం సీఐ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పారా మిలిటరీ సిబ్బంది కవాతు నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీకేదిన్నె పోలీసు సిబ్బంది పారా మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగ కమిటీల ఎంపిక

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా ఎస్సీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి విభాగ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలిలా ఉన్నాయి.

ఎస్సీ విభాగం

జిల్లా అధ్యక్షులుగా చెప్పలి వినోద్‌కుమార్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా బక్కా నాగరాజు (కడప), డి.డేనియల్ బాబు (పులివెందుల), వి.డేవిక్ (జమ్మలమడుగు), రవికుమార్ (మైదుకూరు), పి.భాస్కర్ (కమలాపురం), కె.బాబు (బద్వేలు), సెక్రటరీలుగా ఎస్.డేవిడ్, ఎ.నాగేంద్ర (కడప), చంటి (ప్రొద్దుటూరు), ఎస్.రాజ, పి.హరిప్రసాద్, యోహాన్ (పులివెందుల), ఎం.సింగరయ్య, డి.రవి ప్రకాశ్ (జమ్మలమడుగు), టి.శ్రీకాంత్ (మైదుకూరు) ఎం.సుబ్బన్న, పి.భాస్కర్, కరుణాకరన్ (కమలాపురం), జి.ప్రతాప్ (బద్వేలు)తోపాటు మరో 20 మందిని జాయింట్ సెక్రటరీలుగా నియమించారు.

బీసీ విభాగం

జిల్లా అధ్యక్షులుగా బంగారు నాగయ్య యాదవ్ (కడప), ఉపాధ్యక్షులుగా జి.మధుసూదన్‌రావు (కడప), ప్రధాన కార్యదర్శులుగా డి.గుర్రయ్య (బద్వేలు), సి.వెంకట రమణ (కడప), టి.నిత్యపూజయ్య (కమలాపురం), రమణయ్య (మైదుకూరు), టి.బాలయ్య, వై.నాగశేఖర్, వి.సూర్యనారాయణ (జమ్మలమడుగు), శేషయ్యగౌడ్, మాధవ ఆచారి, కొండయ్య, చంద్రమౌళి (పులివెందుల)బి.నాగరాజు (ప్రొద్దుటూరు)తోపాటు 16 మంది సెక్రటరీలుగా, 16 మంది జాయింట్ సెక్రటరీలుగా, 22 మంది సభ్యులుగా నియమించారు.

మైనార్టీ విభాగం

జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ చాంద్‌బాష (కడప), ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్‌బాష, షేక్ మౌలాన బాష (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మహబూబ్‌బాష (బద్వేలు), సి.షేక్షావలీ (కమలాపురం), ఎస్.ఫయాజ్‌బాష (జమ్మలమడుగు), ఎస్.ఖలందర్ (పులివెందుల), సయ్యద్ జమాల్ (ప్రొద్దుటూరు), అతావుల్లా (మైదుకూరు), సయ్యద్ న్యామతుల్లా (కడప)తోపాటు 14 మంది సెక్రటరీలుగా, 18 మంది జాయింట్ సెక్రటరీలుగా, ఐదుగురు సభ్యులను నియమించారు.

విద్యార్థి విభాగం

జిల్లా అధ్యక్షులుగా టి.గురుసాయి దత్త (కడప), ఉపాధ్యక్షులుగా సి.సాయి నారాయణరెడ్డి (బద్వేలు), బి.శ్రీకాంత్‌రెడ్డి (జమ్మలమడుగు), ప్రధాన కార్యదర్శులుగా వి.కార్తీక్, టి.శివగంగాధర్‌రెడ్డి (కడప), బి.రాజకుళ్లాయప్ప (పులివెందుల), జి.సాయికుమార్‌రెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా పి.జయాకర్, షేక్ అబ్దుల్ ఖాదర్ (జమ్మలమడుగు), ఎన్.ప్రవీణ్, పి.ధీరజ్ గణేష్ (కడప), కె.రుద్రసేనారెడ్డి (జమ్మలమడుగు), కోశాధికారిగా వై.రాఘవేంద్రారెడ్డి (పులివెందుల)తోపాటు 18 మంది సభ్యులను నియమించారు.

మార్కులు ఒక్కటే ప్రామాణికం కాదు

వేంపల్లె : విద్యార్థి జీవితంలో మార్కులు ఒక్కటే ప్రామాణికం కాదని, సంపాదించుకున్న జ్ఞానం ద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని మండల విద్యాశాఖ అధికారి-1సి జాఫర్ సాదిక్ తెలిపారు. బుధవారం స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు దిశనిర్దేశం చేసి మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా శ్రమించి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మండలవిద్యాశాఖ అధికారి-2 స్టాలిన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అతిముఖ్యమైన అంశమని, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు గుజ్జుల కృష్ణారెడ్డి విద్యార్థులు పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. విశ్రాంత విద్యాశాఖ అధికారి బండివీరారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి